పోలింగ్ అధికారులకు సూచనలు ఇస్తున్న రామ్మూర్తి

ఎన్నికల నిర్వహణపై పీవోలకు శిక్షణ

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 30 : అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని పోలింగ్ అధికారులు, అసిస్టెంట్ పోలింగ్ అధికారులకు సోమవారం స్థానిక డిగ్రీ కళాశాలలో శిక్షణ ఇచ్చారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో వాసం రామ్మూర్తి వివరించారు. 300 మందికి ముగ్గురు మాస్టర్ ట్రైనర్లతో ఈవీఎంల వినియోగం, మాక్ పోలింగ్ నిర్వహణ, ఓటరు వేలుపై సిరా మార్కు పెట్టడం, ఎన్నికల సామగ్రిని తిరిగి కలెక్షన్ సెంటర్లో అప్పగించడం వంటి విషయాలపై ప్రొజెక్టర్ ద్వారా, ఈవీఎంల ద్వారా శిక్షణ ఇచ్చారు. మంగళవారం మరో 300 మందికి శిక్షన ఇవ్వనున్నట్లు రామ్మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ డీ వెంకటేశ్వర్లు, ఆర్ఐలు అర్జున్, రవీందర్ పాల్గొన్నారు.

బండా ప్రకాశ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

బండా ప్రకాశ్‌ను కలిసిన

ముదిరాజ్ సంఘం నాయకులు

చిల్పూరు, అక్టోబర్ 30 : శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్‌ను మత్స్య సొసైటీ జిల్లా చీఫ్ ప్రమోటర్ నీల రాజు, ముదిరాజ్ సంఘం నాయకులు సోమవారం హనుమకొండలో మర్యాదకపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన మండల కార్యవర్గ సభ్యులు బండా ప్రకాశ్‌తో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు కండ్లకోల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు శాగ నగేశ్, ప్రచార కార్యదర్శి కొత్తపల్లి యాకరాజు, చిన్నపెండ్యాల ముదిరాజ్ సంఘం గౌరవాధ్యక్షుడు శాగ శ్రీనివాస్, కార్యదర్శి ఈర్ల రాజు, డైరెక్టర్లు శాగ రమేశ్, పుప్పాల రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ ఆంజనేయులు

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

జఫర్‌గఢ్, అక్టోబర్ 30 : రైతులు తాము పండిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని తహసీల్దార్ ఆంజనేయులు కోరారు. మండలం లోని తిమ్మంపేట, తీగారం గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఆంజనేయులు మాట్లాడుతూ రైతు మధ్య దలారీలను ఆశ్రయించొద్దని, మద్దతు ధర కోసం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అనిల్‌బాబు, ఐకేపీ ఏపీఎం సురేందర్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

రఘునాథపల్లి, అక్టోబర్ 30: విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన ఘటన మండల కేంద్రంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక రైల్వేస్టేషన్ వెనుకాల గల శ్రీకాశీ విశ్వనాథస్వామి ఆలయంలో నందిగామ పురుషోత్తమశర్మ పూజారిగా పనిచేస్తుంటాడు. సోమవారం పూజలు ముగించుకొని ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లాడు. కొద్దిసేపు అనంతరం ఇంట్లో నుంచి పొగలు రావడంతో గమనించిన స్థానికులు పూజారికి సమాచారం అందించాడు. పురుషోత్తమశర్మ వచ్చి చూడగా అప్పటికే బట్టలు, బియ్యం, రూ.10 నగదు మంటల్లో కాలిపోయాయని బాధితుడు తెలిపాడు.

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

- నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా
- సీఎం కేసీఆర్ సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేస్తా
- బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి
- సాగరం, తిడుగులో పార్టీ శ్రేణులతో ఆత్మీయ సమావేశాలు

సాగరంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

జఫర్‌గఢ్, అక్టోబర్ 30 : ఎన్నికల్లో తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని సాగరం, తిడుగు గ్రామాల్లో సోమవారం నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ సాగరం, తిడుగు గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఆకేరు వాగుపై చెక్ డ్యామ్ నిర్మాణం చేపడుతానన్నారు. సాగరం, తిడుగు గ్రామాల మీదుగా గర్మిళ్ల పల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటానని ఆయన వివరించారు. గ్రామాల్లోని అన్ని కుల సంఘాలకు కమ్యూనిటీ భవనాలను నిర్మిస్తానని శ్రీహరి తెలిపారు. 1994, 1999, 2008లో ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేశానని, 2014లో ఎంపీగా, డిప్యూటీ సీఎంగా ప్రజలకు అందించిన సేవలను గుర్తు చేశారు. నిజాయితీగా, అవినీతికి ఆస్కారం లేకుండా చేపట్టిన అభివృద్ధి పనులను కడియం శ్రీహరి వివరించారు. రాజకీయాలను ప్రజా సేవకే వినియోగించానన్నారు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయాలని సీఎం కేసీఆర్ ఆదేశించారని, వారి ఆశీస్సులతోపాటు ప్రజలంతా దీవెనలు అందించాలని కోరారు.

సీఎం కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి

సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందని కడియం శ్రీహరి అన్నారు. రైతుబందు, రైతు బీమా పథకాలతోపాటు వ్యవసాయానికి ఉచితంగా నిరంతర విద్యుత్ ఇస్తున్న రాష్ట్రం దేశంలో కేవలం తెలంగాణ మాత్రమేనన్నారు. 2014 కు ముందు రైతులు అనుభవించిన కరెంట్ కష్టాలు అన్నీ, ఇన్నీ కావని గుర్తు చేశారు. నాణ్యమైన కరెంట్ రాక మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలి పోయి రైతులు ఆందోళన చేసేవారని చెప్పారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడంతోపాటు వ్యవసాయాన్ని పండుగలా మార్చారని తెలిపారు. సమైక్య పాలనలో సాగు, తాగునీటి సమస్య ఉండేదని, లక్షలాది ఎకరాలు బీడుగా మారాయన్నారు. తెలంగాణ సర్కారు అధికారంలోకి వచ్చాక సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడంతో ఏటా రెండు పంటలకు సాగునీరుందుతుందన్నారు. పేదల కష్టాలను తొలగించేందుకు ఆడబిడ్డల పెళ్లికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల్లో రూ.లక్షా 116 అందిస్తున్నట్లు తెలిపారు. ఆసరా పింఛన్ల తోపాటు నేత, గీత, బీడి కార్మికులకు పింఛన్లు ఇస్తున్న సీఎం కేసీఆర్ ఈ ఎన్నికల్లో మరోసారి విజయం సాధిస్తారని తెలిపారు. నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యేగా తనను ఆశీర్వాదించాలని ఆయన కోరారు. నియోజకవర్గ అభివృద్ధే ఏజెండాగా పని చేస్తానని శ్రీహరి అన్నారు. తన గెలుపునకు అన్ని సంఘాల నాయకులు, మహిళా సంఘాల సభ్యులు మద్దతు పలకాలని ఆయన కోరారు.

తిడుగు, సాగరంలో బీఆర్ఎస్‌లో చేరికలు..

తిడుగు, సాగరం గ్రామాల్లో టీడీపీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరిలో బండి యాదగిరి, వాసం కృష్ణమూర్తి, పింగిలి భాషా, కత్తుల కొమురయ్యతో పాటు సుమారు 20 మంది చేరగా వారికి కడియం శ్రీహరి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

కడియం శ్రీహరికి ఘన స్వాగతం పలికిన ప్రజలు...

సాగరం, తిడుగు గ్రామాల్లో నిర్వహించిన బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశాలకు హాజరైన ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరికి ఆయా గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. డప్పు చప్పుళ్లతో, డీజే పాటలతో నీరాజనం పలికారు. మహిళలు పెద్ద ఎత్తున హాజరై కడియం శ్రీహరికి వీర తిలకం దిద్ది ర్యాలీలో పాల్గొన్నారు. సాగరంలో యువకులు గజమాలతో కడియం శ్రీహరిని సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ ఇల్లందుల బేబి, పీఏసీఎస్ చైర్మన్ తీగల కర్ణాకర్‌రావు, స్టేషన్ ఘన్‌పూర్ మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటస్వామి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి, రాజేశ్‌నాయక్, ఇల్లందుల శ్రీనివాస్, తిడుగు సర్పంచ్ స్వప్న, మాజీ సర్పంచ్ నల్లతీగల మణెమ్మ, సాగరం మాజీ సర్పంచ్‌లు వట్టి ఇన్నారెడ్డి, వజీరు రాజేశ్వర్‌రావు, బొజ్జ భిక్షపతి, మాజీ ఎంపీపీ గాదెపాక అయోద్య, ఎండీ ముజీబ్, నాఇయకులు నల్లతీగల భాషా, కడారి శంకర్, హరి ప్రసాద్, లోనె నాగేశ్వర్‌రావు, పిన్నింటి శ్రీనివాస్, వజీరు యువరాజు, తాటికాయల చేతన్, గజ్జి రాజు, నాగరాజు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కడియం శ్రీహరికి బేడ బుడిగ జంగాల మద్దతు

చిల్పూరు : స్టేషన్ ఘన్‌పూర్ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచిన కడియం శ్రీహరిని భారీ మోజార్టీతో గెలిపిస్తామని బేడ బుడిగ సంఘం నాయకులు తెలిపారు. సోమవారం హనుమకొండలో కడియం శ్రీహరిని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు ఇల్లందుల సుదర్శన్ ఆధ్వర్యంలో బేడ బుడిగ జంగాల జిల్లా ఉపాధ్యక్షుడు మోటం రాములు, మండల అధ్యక్షుడు మోటం రాజు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటం గురువయ్య, మోటం చంద్రయ్య, మోటం నర్సయ్య, మోటం రవి, మోటం ఎల్లయ్య, పురనం శంకర్, మోటం పవన్, మోటం శేఖర్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

కడియం శ్రీహరితో బేడ బుడిగ జంగాల సంఘం నాయకులు

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి : సీఐ

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 30 : ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సీఐ సట్ల రాజు కోరారు. సోమవారం మండలంలోని తాటికొండ, సముద్రాల గ్రామాల్లో ఎన్నికలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఐదేళ్లకోసారి వచ్చే ఎన్నికల్లో నచ్చిన వ్యక్తికి ఓటు వేయాలని ఆయన సూచించారు. సోషల్ మీడియాలో వ్యక్తి గత దూషణలతో పోస్టు చేసిన వారిపై, గ్రూప్ అడ్మిన్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమాళిని పాటించి సహకరించాలని కోరారు. ప్రశాంతయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు

జఫర్‌గఢ్, అక్టోబర్ 30 : సాధారణ ఎన్నికల నిర్వహణపై మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కళాశాల విద్యార్థులకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దేవులపల్లి శ్రీకాంత్ అధ్యక్షత వహించగా ఎస్సై మహేందర్ మాట్లాడారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటారని ఆయన పేర్కొన్నారు. సెలఫోన్లలో వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ తదితర సోషల్ మీడియా గ్రూపుల్లో ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా పోస్టింగ్‌లు పెడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై మహేందర్ తెలిపారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు ఎస్సై మహేందర్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు జానీ నాయక్, మహేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్సై మహేందర్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీకాంత్

పురస్కారం స్వీకరిస్తున్న మోహనకృష్ణ

మోహనకృష్ణకు సాహితీ పురస్కారం

జనగామ చౌరస్తా, అక్టోబర్ 30 : జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ ఎక్కలదేవి మోహనకృష్ణ భార్గవ కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఫిల్మ్ భవన్ వేదికగా అంతర్జాతీయ అద్భుత సాహితీ పురస్కారంతో పాటు పంచలోహ గండభేరుండ కంకణం అందుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను సోమవారం ఆయన తెలిపారు. ఇటీవల వర్చువల్ విధానంలో ఆర్యాణీ సకల కళా వేదిక, గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కవితల పోటీల్లో మోహనకృష్ణ భార్గవ రాసి సమర్పించిన రెండు కవితలు ఉత్తమ కవితలుగా ఎంపికయ్యాయి. దీంతో పురస్కారం లభించిందని తెలిపారు. ఈ సందర్భంగా మోహనకృష్ణ భార్గవను కవులు, కళాకారులు, ప్రముఖులు అభినందించారు.